# ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి

- ఇల్లందు ప్రజల తీర్పును శిరసావహిస్తా..
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్..



**ఇల్లందు,డిసెంబర్ 4(కెరటం ప్రతినిధి):**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్న క్రమంలో ఇల్లందులో సైతం కాంగ్రెస్ గాలివీచి తాము ఓటమి పాలైనట్లు, కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలకు ఆ పార్టీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.సోమవారం పట్టణంలోని ఐత ఫంక్షన్ హాల్ లో ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ..ప్రజా తీర్పును సిరిసావహిస్తూ ప్రజాసంక్షేమం ప్రజా సమస్యలపై ప్రతిపక్ష హెూదాలో రాజీలేని పోరాటం చేస్తామన్నారు.ఇదిలా ఉండగా తన హయాంలో అభివృద్ధి సంక్షేమ అని సంబంధించి తీసుకొచ్చిన నిధులను నేటి నూతన ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పనులు పూర్తి చేయాలన్నారు.దాదాపుగా రూ.600 కోట్ల పైగా నిధులు సంబంధించిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయని వాటిని తిరిగి కొనసాగించాలని ఇందుకు తాము పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వా నికి స్థానిక ఎమ్మెల్యేకి సహకరిస్తామని తెలిపారు. ఐదేళ్లపాటు తనకు సహకరించిన బీఆర్ఎస్ కుటుంబానికి నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా గెలుపొందిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అభినందనలు తెలిపారు. గ్రంధాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్,పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు

- ప్రజలు ఎంత ఆవేశంగా ఉన్నారో ఎన్నికల ఫలితాలతో స్పష్టం
- కూనంనేని గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన ఓటర్లకు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- రంగారావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



**పాల్వంచ,డిసెంబర్ 4(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు ఎంత ఆవేశపూరితంగా ఉన్నారో నిన్న వెలువడిన ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని, పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు అని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం పాల్వంచలోని మాజీ ఎంపి, ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపిఐ పార్టీ అభ్యర్థి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు భారీ మెజారిటీతో గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, మిత్రపక్షాల కార్యకర్తలకు, నియోజకవర్గం ఓటర్లకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యునిగా గెలుపొందిన కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ, మండల కమిటీ అధ్యక్షులు కొండెం వెంకన్న, సీనియర్ కార్యకర్తల అందరి తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు కొత్తగుడెం ఎమ్మెల్యే సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు ముఖ్య కారణమైన మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల నాగేశ్వరావు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరిలకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కమిటీ తరుపున నూకల రంగారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, ఇమానెలు, రాంబాబు, సూర్య కిరణ్, కొండలరావు, శాంతి వర్ధన్, కొమ్రరాజా విజయ్, హుస్సేన్, తదితరలు, పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందిస్తాం
- కాంగ్రెస్, సిపిఐను ఆదరించిన జిల్లా ఓటర్లు ధన్యవాదాలు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, డిసెంబర్ 4(కెరటం ప్రతినిధి)**



కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిడిపి, టిజెఎస్ పక్షాల సమిష్టి కృషితోనే జిల్లా లోని ఐదు స్థానాల్లో నాలుగు అసెంబ్లీ స్తనాలు కైవసం చేసుకున్నామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరి భవన్"లో అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక పాలన పాలనా సాగించింది, గులాబీ పాలనతో విసిగి పోయిన ప్రజలు కాంగ్రెస్, సిపిఐ మిత్రపక్షాలను ఆదరించారని, వారి ఆకాంక్షలను అనుగుణంగా సేవలందిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర మేనిఫెస్టో హామీలు అర్హులైన పేదలకు అందేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలనా సాగించే వారిని తిరస్కరిస్తారని ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు సిపిఐ అందించిన సేవలకు ఫలితం లభించిందని, రెట్టింపు ఉత్సహంతో మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలకు, మిత్రపక్షాలను ఆదరించిన ప్రజలకు సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.



## నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో వుంటా..

**డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వం, డిసెంబర్ 4(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికీ 24 గంటలూ అందుబాటులో వుంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలను కొత్వాల కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలతో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్వాల అన్నారు.

**పెద్దమ్మతల్లి దేవాలయంలో కొత్వాల ప్రత్యేక పూజలు**

పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుచుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సమాయత్తం చేస్తున్న సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి కూనంనేని సాంబశివ రావు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్త య్య, జగన్నాథపురం సర్పంచ్ బానోత్ అనిత, మండల కాంగ్రెస్ అధ్యక్షు లు కోండం వెంకన్న, మాజీ జెడ్పీటీసీ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు బాలి నేని నాగేశ్వరరావు, బాదార్ల జోషి, వీసంశెట్టి శ్రీనివాసరావు, గంధం నర్సింహా రావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, అజ్మీరా రమేష్, మంగయ్య, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

